

రోటరీ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామహరిప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. గొన్నాబత్తుల రామారావు మనవరాలు కార్తీక పుట్టినరోజును పురస్కరించుకుని, తిమ్మరాజుపాలేనికి చెందిన అయినీడి సత్యవతి 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు అయినీడి పల్లారావు, జ్యోతి దంపతులు శ్రీ సత్య సాయి నిత్యాన్నదాన సేవా పథకం ద్వారా ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామహరిప్రసాద్, సెక్రటరీ దారపురెడ్డి శ్రీరామ ప్రతాప్, ట్రెజరర్ గుంటిపల్లి సత్యసాయి, వెంకట సుబ్బారావు, పొన్నా సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు అన్నదాత సుఖీభవ

- ఆగస్టు 2న బ్యాంకు ఖాతాలకు జమ
- జిల్లాలో 1,13,539 మంది రైతులకు రూ. 79.47 కోట్ల మేర లబ్ధి
- 2,992 మంది దరఖాస్తులు తిరస్కరణ



ప్రజాశక్తి -కొవ్వూరు

కూటమి సర్కార్ ఎట్టకేలకు అన్నదాతపై కరుణ చూపింది. తాము అధికారంలోకొస్తే ఏటా రైతుకు రూ.20 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ సాయం కోసం రైతులు ఏడాది నుంచి ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద కేంద్రం అందించే రూ. 6 వేలు సాయం లో మొదటి విడత కింద ఆగస్టు రెండో తేదీన రైతుల ఖాతాలో రూ.2వేలు జమ చేయనుంది. అదే రోజు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద రూ.5వేల సాయం అందించాలని నిర్ణయించింది. మొత్తంగా ఒక్కో రైతుకు రూ.7వేలు చొప్పున అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 2.50లక్షలు మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తొలుత 2,16,544 మందికి అర్హత ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. వీరిలో 2,992 ఇకెవైసి తిరస్కరణకు గురయ్యాయి. మరో 13 మందికి ఇకెవైసి చేయాల్సి ఉంది.చివరకు జిల్లా వ్యాప్తంగా 1,13,539 రైతులను అర్హులుగా తేల్చారు.

రైతులను నిరాశపరిచిన జాబితా

జిల్లా వ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వ హయాంలో 1,33,502 మందికి రైతు భరోసా పథకం కింద రూ.13వేల పెట్టుబడి సాయం అందించేవారు. ఒక్కో ఏడాది రైతుల సంఖ్య అటు ఇటుగా ఉన్న సరాసరి 1.25 లక్షల మంది వరకు లబ్ధి పొందేవారు. ఈసారి ఆ సంఖ్య 1,13,539 పడిపోవడం పట్ల జిల్లా రైతులు నిరాశ చెందుతున్నారు. 2.50 లక్షల మంది రైతులు దరఖాస్తు చేసుకుంటే సుమారు 37 వేల మంది రైతుల దరఖాస్తులను అధికారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. పైగా మొదటి ఏడాది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపక చేయకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి ఏడాది ఈ పథకం కింద రైతులు సుమారు రూ.79.50 కోట్లు ఆర్థిక సాయాన్ని కోల్పోయారు. ప్రస్తుతం కేంద్రం అందిస్తున్న పిఎం కిసాన్ రైతుల సంఖ్య కంటే అన్నదాత సుఖీభవ రైతుల సంఖ్య సుమారు 6,500 మంది తక్కువగా ఉండడం పట్ల రైతులు నిరాశ చెందుతున్నారు.

రూ. 79.47 కోట్ల రైతుల ఖాతాల్లో జమ

జిల్లా వ్యాప్తంగా పిఎం కిసాన్ ద్వారా 1.20 లక్షల మంది రైతులకు రూ.24 కోట్లను కేంద్రం అందిస్తుంది. 1,13,539 మంది రైతులకు రూ.5వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రూ.55,47,73,000 నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు జాబితాను సిద్ధం చేశారు. ఏటా ఏప్రిల్–జూలై మధ్య మొదటి విడత, ఆగస్టు నవంబర్ నెల మధ్య రెండో విడత సాయం, డిసెంబర్ మార్చి మధ్య మూడో విడత సాయం అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కలిపి ఏటా రైతులకు రూ. 20వేలు సాయం అందించాల్సి ఉంది. దీనిలో ఆగస్టు రెండో తేదీన రూ.7వేలను మొదటి విడతగా అందిస్తున్నారు. మిగిలిన రెండు విడతల్లో రూ. 13వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు.

రాజానగరం రైతులకు గరిష్ట లబ్ధి :

రాజనగరం మండలంలో గరిష్టంగా 9,911 మంది రైతులకు లబ్ధి పొందుతున్నారు. కోరుకొండలో 9,158 మంది, నల్లజర్లలో 8,756, రంగంపేటలో 8,238 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో అత్యల్పంగా 1,293 మంది లబ్ధి పొందుతుండగా గరిష్టంగా రాజనగరం నియోజకవర్గంలో 25,778 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. గోపాలపురంలో 23,254, నిడదవోలులో 19,179, కొవ్వూరులో 14,720, అనపర్తి నియోజకవర్గంలో 17,430 రైతులకు అన్నదాత సుఖీభవ కింద లబ్ధి చేకూరనుంది.

పెండింగ్ లో 13 మంది ఇకెవైసి

జిల్లాలో ఇంకా 13 మంది రైతులకు ఇకెవైసి పెండింగ్‌లో ఉందని అధికారులు లెక్క తేల్చారు. కొవ్వూరు మండలంలో ముగ్గురు, అనపర్తి లో ఇద్దరు, దేవరపల్లి సీతానగరం గోకవరం కడియం చాగల్లు గోపాలపురం కోరుకొండ బిక్కవోలు మండలాల్లో ఒక్కొక్కరు చొప్పున ఇంకా ఇకెవైసి పూర్తి చేసుకోవాల్సి ఉందని అధికారులు లెక్క తేల్చారు.

మండలం	మొత్తం	ఇకెవైసి పూర్తి అయినవి	ఇకెవైసి తిరస్కరణ	ఇకెవైసి చేయాల్సినవి
కొవ్వూరు	5002	4866	133	5
అనపర్తి	3379	3308	69	3
దేవరపల్లి	6913	6677	235	2
సీతానగరం	6898	6719	178	1
గోకవరం	7825	7617	207	1
కడియం	4336	4250	85	1
చాగల్లు	5586	5437	148	1
కోరుకొండ	9354	9158	195	1
గోపాలపురం	8049	7821	227	1
బిక్కవోలు	6036	5884	151	1
తాళ్లపూడి	4499	4425	74	0
నిడదవోలు	7838	7659	179	0
పెరవలి	7212	6975	237	0
ఉండ్రాజవరం	4727	4545	182	0
రాజమండ్రి రూరల్	1319	1293	26	0
రాజానగరం	10100	9911	189	0
నల్లజర్ల	9018	8756	262	0
రంగంపేట	8453	8238	215	0
మొత్తం	116544	113539	2992	13

ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ



పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద ఆగస్టు రెండో తేదీన రైతుల ఖాతాల్లో రూ. 7వేలు చొప్పున జమవుతాయి. జిల్లా వ్యాప్తంగా 1,13,539 రైతులకు అర్హత ఉన్నట్లు లెక్క తేలింది. మరో 13 మంది రైతుల ఇకెవైసి పెండింగ్‌లో ఉంది. ఇకెవైసిని పూర్తి చేసుకుంటే వీరికి కూడా ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంది. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో సంప్రదించాలి.

- ఎస్ మాధవరావు జిల్లా వ్యవసాయ అధికారి

స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి : సిపిఎం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరంలో అవగాహన కల్పిస్తున్న సిపిఎం నాయకులు



దేవరపల్లిలో మార్కెట్ వద్ద....

ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లను అడ్డుకోవాలని సిపిఎం పిలుపునిచ్చింది. నగరంలోని అంబేద్కర్ నగర్‌లో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రచారం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలను తెలియజేసే కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.పూర్ణిమరాజు మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో విద్యుత్ లేని మానవ జీవితాన్ని ఊహించుకోలేమన్నారు. ప్రజల అవసరాన్ని అవకాశంగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రూపాల్లో విద్యుత్‌ఛార్జీల భారాలను వేస్తున్నాయన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, మళ్లీ పెంచబోమని కూటమి పార్టీలు ఎన్నికల్లో హామీ ఇచ్చాయన్నారు. కాని అధికారంలోకొచ్చిన ఏడాదిలోనే ప్రజలపై రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారం మోపారన్నారు.కరెంట్ బిల్లుల్లో ఫిక్స్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఈడి, సర్ ఛార్జీలు, ఈడి వడ్డీ, ట్రూ అప్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఏ పేరుతో 3 రకాల ఛార్జీలు వేస్తున్నారన్నారు. వీటిని వ్యతిరేకించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ వల్ల ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. రీచార్జ్ చేసుకుంటునే విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. లేకుంటే చీకట్లో మగ్గాల్సిందేనన్నారు. గతంలో బిల్లులు చెల్లింపునకు గ్రేస్ పిరియడ్ ఉండేదని స్మార్ట్ మీటర్ల వల్ల అది ఉండదన్నారు. సాయంత్రం 6 గం నుండి 10 గంటల సమయంలో ఎక్కువగా కరెంట్ వాడుతుంటామని, ఆ సమయంలో కరెంటు వాడకానికి యూనిట్ ధర ఎక్కువగా ఉంటుందన్నారు. దీనికి "టైం ఆఫ్ ది డే" అనే ముద్దు పేరు పెట్టారన్నారు. స్మార్ట్ మీటర్ ఖరీదు సింగిల్ ఫేజ్‌కి రూ.8,927, త్రీ ఫేజ్ రూ.17,286 ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని 93 నెలల్లో మన విద్యుత్ బిల్లులతో కలిపి వసూలు చేస్తారన్నారు. రాష్ట్రంలో 2 కోట్ల మీటర్లు బిగించడానికి అదానీ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారన్నారు. వీటి వల్ల ప్రజలపై రూ.25వేల కోట్ల భారం పడుతుందన్నారు. ప్రజలందరూ ఈ భారాలను గుర్తించి స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు వంతల రాంబాబు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దేవరపల్లి : గృహాలకు అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలు అడ్డుకోవాలని సిపిఎం నాయకులు ఎస్.భగత్ పిలుపునిచ్చారు స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా పెంచిన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ దేవరపల్లిలో మార్కెట్ వద్ద మంగళవారం కరపత్ర ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా భగత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదన్నారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిందని విమర్శించారు. విద్యుత్‌రంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరించే విధానాల్లో భాగంగానే అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు అని తెలిపారు. దీని వల్ల ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. ఈ మీటర్లను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.రత్నాజీ, ఉండవల్లి కృష్ణారావు, ఎం.రామారావు, పి.సత్యనారాయణ, అయినపర్తి శ్రీనివాసరావు ప్రజా సంఘాల నాయకులు ఆచంట సుభాష్ చంద్రబోస్ విశ్రాంత ఉపాధ్యాయులు పి.రామారావు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

నేడు జగన్నాథపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎడిఒ రవిశంకర్ మంగళవారం తెలిపారు. విద్యుత్ శాఖ ఇఇ నారాయణ అప్పారావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని జగన్నాథపురం 3/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి జగన్నాథపురం హెడ్ క్వార్టర్ ఫీడర్ ఆర్‌డిఎస్‌–ఎస్ వర్క్ నిమిత్తం గృహాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపేస్తామని తెలిపారు. ఇండస్ట్రియల్ ఫీడర్‌పై ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

షాపుల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కాల్దారిలో దుకాణాలను ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, ఇఒపిఆర్‌డి ఆంజనేయ శర్మ, పంచాయతీ కార్యదర్శి వి.శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామసభలో, గ్రామానికి చెందిన దుకాణదారుల విజ్ఞప్తుల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామసభ సందర్భంగా ఈనెల చివరి వరకు మాత్రమే షాపుల యజమానుల వద్ద ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగులను వినియోగించుకునేందుకు అనుమతి ఉందన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి గ్రామంతో పాటు మండలంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తప్పనిసరిగా నిషేధించాలని తెలిపారు

అన్నదాత సుఖీభవ ఫిర్యాదులపై చర్యలు


సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అన్నదాత సుఖీభవ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి అన్నదాత సుఖీభవ, పి4 సర్వే, గృహనిర్మాణాలు తదితర అంశాలపై జిల్లా , డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్నదాత సుఖీభవకు అనర్హులైన రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి మండల, డివిజన్, జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరస్కరణ కారణాలు వివరించి, సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ నంబర్ 0883-2944455 అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వివరాలు ఆధార్ లింకింగ్ కీలకం అన్నారు. లబ్ధిదారుల ఖాతాల ఆధార్ లింకేజీ లేని కారణంగా డిబిటి జమ కాకపోతున్నందున, అన్ని ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గృహ నిర్మాణ పురోగతిపై ప్రగతి సాధించలేని మండలాల్లో ఎంపిడిఒలు, గృహ నిర్మాణ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పి4 బంగారు కుటుంబాలపై దృష్టి పెట్టాలని, సర్వే వేగవంతం చేయాలన్నారు. మార్గదర్శులు కేవలం ఆర్థికంగా కాకుండా, బంగారు కుటుంబాల స్థితి గతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మార్పు తీసుకు రావాలన్నారు. కాలువల పూడికతీత పనుల పురోగతిపై క్షేత్రస్థాయి నివేదిక కోరారు. వర్షాకాలంలో ముంపు నివారణకు వీటిపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు. ప్రతి శనివారం వసతిగృహాలను ఎంపిడిఒలు, తహశీల్దార్లు సందర్శించాలన్నారు. దోమల నివారణ చర్యలకు మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయాలన్నారు. ఎస్ఒపి ప్రకారం రీ సర్వే జరగాలని, అన్ని భూ యజమానులకు సమాచారం వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, హౌసింగ్ పీడీ ఎస్.భాస్కర్‌రెడ్డి, సిపిఒ ఎల్.అప్పలకొండ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ బివి.గిరి, జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నెహ్రూ

మల్లవరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి -గోకవరం

సుపరపాలనలో తొలి అడుగు కార్యక్రమం మల్లవరం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. అనంతరం రచ్చబండలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు అందించాలని, పశువుల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, డ్రెయినేజీలు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యుత్ సమస్యను పదిరోజుల్లోగా పరిష్కరించాలని ఎలక్ట్రికల్ ఎఇకి సూచించారు. ఏడాదిలో మంచినీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో రూ.3.50 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. రూ.130 కోట్లతో మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి 17శాతం పనులు పూర్తి చేయించామన్నారు. వైసిపి ప్రభుత్వం ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని తెలిపారు. భూపతిపాలెం గురుకుల పాఠశాల ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, అడపా భరత్‌బాబు, ఉంగరాల రాము, కన్నబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సర్పంచ్ విడుదల లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ఎం.అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో త్రిసభ్య కమిటీ దర్యాప్తు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద ఆపరేషన్‌లు సక్రమంగా జరగడం లేదని, చేసినా వికటిస్తున్నాయని సోమవారం పిజిఆర్ఎస్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గండికోట విష్ణు ఫిర్యాదు నేపథ్యంలో మంగళవారం అధికారులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్ జె.పద్మశ్రీ ఆధ్వర్యంలోని త్రిసభ్య కమిటీ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దర్యాప్తు చేపట్టింది. ఫిర్యాదుదారుడు గండికోట విష్ణు తన భార్య అనంతలక్ష్మికి 10 నెలల క్రితం పెద్ద ఆపరేషన్ చేశారని, ఆపరేషన్ వికటించిందని పాలకొల్లులో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తిరిగి ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. విషయం తెలుసుకున్న మరి కొంత మంది బాధితులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు బందానికి వ్యక్తిగతంగా కలిసి పెద్ద ఆపరేషన్‌లు వికటించటంపై వారు పడిన బాధలను వివరించారు. సుమారు ఆరుగురు బాధితులు లిఖితపూర్వగా ఫిర్యాదు చేశారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని దర్యాప్తు అధికారి పద్మశ్రీ తెలిపారు.

మార్కెట్ యార్డు నూతన కమిటీ బాధ్యతల స్వీకారం


ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాజమండ్రి మార్కెట్ యార్డు నూతన కమిటీ సోమవారం బాధ్యతలు చేపట్టింది. రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గౌరవ చైర్మన్‌గా గల నూతన కమిటీలో మార్ని వాసుదేవ్ చైర్మన్‌గా, బోడపాటి గోపాలకృష్ణ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. నూతన కమిటీని నియమిస్తూ ఈనెల 10న అగ్రికల్చరల్ అండ్ కో ఆపరేషన్ (మార్కెటింగ్)శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. చైర్మన్ మార్ని వాసుదేవ్, వైస్ చైర్మన్ బోడపాటి గోపాలకష్ణ, మెంబర్స్ బండి శ్రీజ్యోతి, బొప్పన నాగేశ్వరరావు, దేవళ్ల రామ్ మోహన్ రావు, గంగిన జాహ్నవి, జంగా వినోద్‌కుమార్, కొల్లి బేబి, కోమలి అయ్యన్నరావు, మామిడిశెట్టి సువర్ణకుమారి, మంద హిమబిందు, బైరతి సరోజినీదేవి, గ్రంధి విజయ లక్ష్మి, కొప్పిశెట్టి మోహన్ గాంధీ, పన్నాల వెంకట లక్ష్మి బాధ్యతలు చేపట్టారు. అలాగే రాజమహేంద్రవరం రూరల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పర్సన్ ఇంచార్జి, హుక్కుంపేట ఆర్‌బికె అసిస్టెంట్ డైరెక్టర్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసరు, తూర్పుగోదావరి జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారు.



బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం చైర్మన్, సభ్యులు

కార్టూ'నిజం'





సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ

పాఠశాల అభివృద్ధిలో హెచ్‌ఎంలే కీలకం

జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి వాసుదేవరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ లాంటి వారని, పాఠశాల ప్రగతిలో వారే కీలకమని డిఇఒ కె.వాసుదేవ రావు అన్నారు. హుకుంపేట ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో ఈ నెల 28 నుంచి నిర్వహిస్తున్న స్కూల్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న ప్రధానోపాధ్యా యులు, రిసోర్స్ పర్సన్‌లతో శిక్షణ, వసతులపై సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంపొందించేలా, విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంచేలా చూడాలన్నారు. విద్యార్థుల గైర్హాజరు తగ్గించాలన్నారు. ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలన్నారు. గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి డి.గౌరీశంకరరావు, కో–ఆర్డినేటర్ కనకబాబు, ఎంఇఒ మధుసూదనరావు, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

ఆట వస్తువుల అందజేత

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మనోజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమిశ్రగూడెం భవిత కేంద్రంలో వికలాంగా విద్యార్థులకు క్యారమ్ బోర్డు, షటిల్ బ్యాట్‌లు, రింగ్స్, స్కిప్పింగ్ రోప్స్, కలర్ కిట్స్ తదితర ఆటవస్తువులను కంటిపూడి నాగేంద్ర, సుకన్య దంపతులు అందించారు. వాటితో పాటూ విద్యార్థులకు అల్పాహారం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమానికి సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జిలాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే భవిత కేంద్రంలోని విద్యార్థులు సైతం సాధారణ విద్యార్థుల మాదిరిగానే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని తెలిపారు. ఆట వస్తువులు అందించడం వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు కుంచాల విజయ శ్రీనివాసరెడ్డి, సభ్యులు గారపాటి విజయదుర్గ, ఉపాధ్యాయులు డి.రవికుమార్, బి.లక్ష్మణరావు, గౌరీదేవి, ఫిజియో థెరపిస్ట్ పి.ఉమాగాయత్రి తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కొవ్వూరు



చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న 35 మందికి సిఎం సహాయనిధి ద్వారా అందిన రూ.36,91,465 విలువ చేసే చెక్కులను ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. మంగళవారం కొవ్వూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చాగల్లు మండలానికి చెందిన 12 మందికి రూ.5,37,803, కొవ్వూరు మండలానికి చెందిన 11 మందికి 14,,38,809లు, తాళ్లపూడి మండలంలో ఎనిమిది మందికి రూ.15,15,358, కొవ్వూరు పట్టణంలో నలుగురు లబ్ధిదారులకు రూ.1,19,500 విలువ చేసే చెక్కులను అందిచారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, బివి.ముత్యాలరావు, పెనుమాక జయరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడిని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - నిడదవోలు

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని నిడదవోలు పోలీసులు కాపాడారు. నిడదవోలుకు చెందిన 25 ఏళ్ల యువకుడు ఆత్మహత్య చేసుకునేందుకు మంగళవారం నిడదవోలులో రైల్వే ట్రాక్‌పైక వెళ్లాడు. దీన్ని గమనించిన ఒక వ్యక్తి 112 కాల్ ద్వారా జిల్లా పోలీసుకు సమాచారం అందించారు. ఎస్‌పి డి.నరసింహకిషోర్ ఆదేశాల మేరకు నిడదవోలు ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్, సిబ్బంది ఘటనా స్థలానికి పంపించారు. వారు వెంటనే సదరు వ్యక్తిని గుర్తించి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. అతని బంధువులకు సమాచారం అందించి వారితో పంపించారు. ఈ సందర్భంగా నిడదవోలు పోలీసులను, కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని పటవల పైడా కళాశాల సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన వ్యక్తి కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కోరంగి పోలీసులు తెలిపారు. యానాం సావిత్రి నగర్‌కు చెందిన చింతా శ్రీనివాస్(36) ద్విచక్ర వాహనంపై కాకినాడ వెళుతుండగా పైడా కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానికులు కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ మృతితో భార్య కన్నీరుమున్నీరైంది. కోరంగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలికలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

తప్పిపోయిన ఎస్.అచ్యుతాపురం గ్రామానికి చెందిన ఇద్దరు బాలికలను పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎస్.అచ్యుతాపురానికి చెందిన ఇద్దరు బాలికలు ఈ నెల 28 నుండి కనిపించట్లేదని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు ఇంద్రపాలెం ఎస్ఐ ఎం.వీరబాబు కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. బాలికల వద్దగల సెల్ ఫోన్ సిగ్నల్స్, సిసి కెమెరాల ఫుటేజ్ ఆధారంగా బాలికలు అమలాపురం వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. అమలాపురం పోలీసుల సహకారంతో తప్పిపోయిన బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ, ఇంద్రపాలెం ఎస్ఐ ఎం.వీరబాబు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

సోలార్ విద్యుత్‌తో అదనపు ఆదాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సోలార్ విద్యుత్ వినియోగంతో అదనపు ఆదాయం వస్తుందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. విద్యుత్ వినియోగంపై సబ్సిడీ పొందుతున్న ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాల వినియోగదారులకు విద్యుత్ శాఖ అదనపు ఆదాయాన్ని కల్పించే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇళ్ల పైకప్పుపై రూఫ్ టాప్ సోలార్, ఫోటో వోల్టాయిక్ ప్లాంటును అనుసంధానం చేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎం.నారాయణఅప్పారావు తెలిపారు. ఈ ప్లాంటుకు సంబంధించి చదరపు అడుగుకు ఒక రూపాయి చొప్పున నెలకు అద్దె రూపంలో చెల్లించనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల, ప్రభుత్వ ఆదేశాల మేరకు అందించే ఈ అవకాశాన్ని మండలంలోని లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఎఇ ఎం.రమేష్‌బాబు సూచించారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ వినియోగదారుని అంగీకార పత్రం విడుదల చేసి, లబ్ధిదారుల ఇళ్లకు పంపిణీ చేసింది. దాని ప్రకారం షరతులను అంగీకరిస్తూ వినియోగదారుడు సంతకం చేస్తే, ఉచిత విద్యుత్‌తో పాటు అద్దె కూడా లభిస్తుందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - నిడదవోలు

రీ సర్వేలో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన సర్వేలో కొంతమంది రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం, అక్రమాలు వల్ల కొంత మంది భూములు ఇతర భూముల్లో కలవడం లేదా తగ్గడం జరిగిందన్నారు. ఇలా అన్యాయానికి గురైన రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావట్లేదన్నారు. రాజకీయ పలుకబడి అధికార పక్షం వైపు ఉన్నవారికి మాత్రమే న్యాయం జరుగుతుందన్నారు. కొలతల్లో తేడా వస్తే సరి చేయకుండా కాలయాపన చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఘర్షణలు తలెత్తుతున్నాయన్నారు. సరి చేయలేనప్పుడు సర్వేలు ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. నష్టపోయిన రైతుల భూముల్ని సర్వే చేసి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

10న కడియపులంక సర్పంచ్ ఎన్నిక

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఆగస్టు 10న జరగనున్నాయి. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని సోమవారం ఎన్నికల షెడ్యూల్ జారీ చేశారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు, ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 2వ తేదీన నామినేషన్లు పరిశీలన, 3న నామినేషన్ల తుది జాబితా ప్రకటిస్తారు, 5వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుంది. అదే రోజు మూడు గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబితా, ఎన్నికల గుర్తులు ప్రకటిస్తారు. 10వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ జరుగుతుంది. దే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ మొదలవుతుంది, అనంతరం ఫలితాలు వెల్లడిస్తారు.

కడియపులంక సర్పంచ్ మార్గాని అమ్మాణి 2023 మే 20న గుండెపోటుతో మృతి చెందారు. అప్పటి నుంచి ఉప సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఉప ఎన్నికను నిర్వహిస్తున్నారు. కడియపులంక సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కడియం ఎంపిడిఒ కె.రమేష్ తెలిపారు. మొత్తం 15,165 ఓట్లు ఉన్నాయని, అందుకు సంబంధించి నాలుగు సచివాలయాల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

కడియపులంక పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్‌లను ఆమె తనిఖీ చేశారు. మొత్తం 15,165 ఓట్లు ఉండగా వీటికి 36 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాసరావు డిపిఒకు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, లైటింగ్, వైద్య సేవలు ఏర్పాటు చేయాలని శాంతామణి సూచించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులతో సమీక్ష నిర్వహించారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపిడిఒ నల్లం శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



ఎన్నికల ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిపిఒ

గ్రామాల్లో ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా...

ప్రజాశక్తి- గోపాలపురం

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాయపాలెం, వేలచింతలగూడెం, పెద్దాపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. వేలచింతలగూడెం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా అనేకమంది నిరుపేదల నివాసాలు దెబ్బతిన్నాయన్నారు. ఆ సమయంలో బాధితులకు గ్రామ, మండల స్థాయి అధికారులు విలువైన సేవలు అందించారని అభినందించారు. బాధితులకు మద్దిపాటి వెంకటరాజు, వేలచింతలగూడెం, పెద్దాపురం టిడిపి నాయకులు రూ.3లక్షలు, పెద్దాపురం అంబేద్కర్ యూత్ రూ.25వేలు అందించారు. మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబాలకు రూ.10వేలు చొప్పున, మిగిలిన కుటుంబాలకు రూ.5వేల చొప్పున అందజేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. వేలచింతలగూడెంలో రూ.1.50 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.5కోట్ల సంక్షేమ పథకాలు అందించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.5 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ అందించామని తెలిపారు. ఈ సందర్భంగా కొర్లపాటి రామును నూతన మండల అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట మధుకృష్ణ, విల్లూరి రాంబాబు, కొర్లపాటి అన్నవరం, గన్నిన మురళి, పరిమి జగదీష్, పిన్నమనేని నాగేంద్ర, కొర్లపాటి రాము, వడ్లమూడి రమేష్, కాకర్ల రామ తులసి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితులకు సాయం అందిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి తదితరులు

జిఒ 137ను తక్షణమే రద్దు చేయాలి

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రభుత్వ భూములను బహుళజాతి సంస్థలకు కట్టబెడుతూ తీసుకొచ్చిన జిఒ 137ను వెంటనే రద్దు చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపో ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. జిఒ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. విశాఖలో 13.83 ఎకరాల ప్రభుత్వ భూములు, విజయవాడలో 4.15 ఎకరాల ఆర్‌టిసి భూములను ఇలా అప్పగించేస్తున్నారన్నారు. బహుళ జాతి సంస్థలను ప్రోత్సహించడం ద్వారా వేలాది మంది చిరువ్యాపారులు, లక్షలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోతారన్నారు. ఆర్‌టిసి ప్రభుత్వ రంగ సంస్థల భూములను కాపాడాల్సిన ప్రభుత్వమే వాటిని నాసనం చేయడం తగదన్నారు. ఈ ధర్నాలో కె.గోపి, షాహీ, నాని, బాబ్జి, మోషే తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు యర్నగూడెం సెంటర్లో మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలుపుదల చేయరాదన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి చట్ట వ్యతిరేక పనులు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ముంపు నివారణకు చర్యలు : ఎంఎల్ఎ వాసు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

నగరంలో ముంపు సమస్య నివారణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు తెలిపారు. అందులో భాగంగా చోడేశ్వరి నగర్ నుంచి మేజర్ డ్రెయిన్ పూర్తి చేశామని రాజమండ్రి సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. 50వ డివిజన్ ఆర్‌టిఒ కార్యాలయం వద్ద కొత్త డ్రెయినేజీ పనులను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కల్వర్డు కట్టినప్పటికీ మేజర్ డ్రైన్ లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1.62 కోట్లతో మేజర్ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. దీని వల్ల ముంపు తగ్గిందన్నారు. అలాగే ఆర్‌టిఒ ఆఫీసు చెంతన డ్రెయిన్‌పై స్లాబ్‌లు వేసేందుకు రూ.25లక్షలతో టెండర్ పిలుస్తున్నారని తెలిపారు. మిగిలిన ప్రాంతల్లోనూ ముంపు నివారణకు అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు కాశి నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, మరుకుర్తి రవి యాదవ్, చింతపల్లి నాని, హరి బెనర్జీ, కొత్తల కిషోర్, కోరుమిల్లి విజయ శేఖర్ తదితరులున్నారు.

నానో టెక్నాలజీ ద్వారా ఎరువుల వాడకం తగ్గింపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నానో టెక్నాలజీ ద్వారా రూపొందిన నానో యూరియా, డిఎపిల వినియోగాన్ని పెంచడం ద్వారా రసాయనిక ఎరువుల వాడకాన్ని 10 నుంచి 25 శాతం వరకు తగ్గించొచ్చని ఎఒ బి.రాజారావు తెలిపారు. మండలంలోని సత్యవాడ, కాల్దరి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. మారుతున్న నూతన వ్యవసాయ పద్ధతులలో భాగంగా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ, జీవన ఎరువులు వాడాలన్నారు. రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా వస్తున్న పథకాలను వివరించారు. వరి సాగు చేసే రైతులు ఆగస్టు 15లోగా బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు రామ భద్రరాజు, నాయకులు కె.విశ్వనాథం, కె.రాంప్రసాద్, రైతులు, విఎఎలు స్వప్న, మీనాక్షి, సాయికుమార్ పాల్గొన్నారు.

జాగృతి బృంద సభ్యునిగా పెద్దిరాజు

ప్రజాశక్తి-గోకవరం



జాగృతి బృంద సభ్యునిగా గుమ్మలదొడ్డికి చెందిన కండెల్లి పెద్దిరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. ఎలాంటి సమస్యనైనా పరిష్కరించి ప్రజలకు సకాలంలో న్యాయం జరిపిస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా జడ్జి గంధం సునీత ఈ లిస్టును ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా న్యాయ శాఖ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి మాట్లాడుతూ జాగృతి టీం సెలక్షన్ సుప్రీంకోర్టు పరిధిలో జరిగిందన్నారు. ఈ బృందంలో కలెక్టర్, ఎస్‌పి, మున్సిపల్ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ అధికారి, ప్యానల్ అడ్వకేట్, పారా లీగల్ వాలంటీర్లు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్యానెల్ అడ్వకేట్లు, పిఎల్‌విలు పాల్గొన్నారు.

రహదారి మూసివేతపై ఆగ్రహం

ప్రజాశక్తి -కడియం

కడియం మండలం మాధవరాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని చైతన్య నగర్‌కు వెళ్లే రోడ్డును, (కడియం పేపర్ మిల్లు రైల్వే గేటు మీదుగా వెళ్ళాలి) సర్వే కర్రలతో పూర్తిగా మూసివేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా చైతన్యనగర్ ప్రజలు, కొండగుంటూరు, సంపత్ నగరం, రాజవోలు తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు, పేపర్‌మిల్లు కార్మికులు, ఉద్యోగులు ప్రతిరోజు వేలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. పేపర్ మిల్లు కార్మికులు రాత్రి, పగలు తేడా లేకుండా రాకపోకలు కొనసాగిస్తారు. చైతన్య నగర్ కు వెళ్లే ముందు (మాధవరాయుడు పాలెం పంచాయతీ పేరిట) ముఖద్వారం నిర్మించడం కోసం ఈ రోడ్డు మూసివేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా రోడ్డును బ్లాక్ చేయడం సరికాదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కడియం రైల్వే స్టేషన్ అధికారిని వివరణ కోరగా తమకు ఎటువంటి సమాచారం లేదని బదులిచ్చారు. రైల్వే ఇంజనీరింగ్ విభాగం వారిని సంప్రదించాలన్నారు. కడియం మండల ఇంజినీరింగ్ అధికారి (పంచాయతీ రాజ్) ను వివరణ కోరగా ఆర్చి నిర్మాణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ సెంట్రింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై జేగురుపాడు గ్రామానికి చెందిన ఫిషర్‌మెన్ సొసైటీ ప్రెసిడెంట్ సాకా కిరణ్‌కుమార్, మాజీ ప్రెసిడెంట్ బల్ల అన్నవరం, కూటమి నాయకులు మద్దుకూరి సూరిబాబు, మోటిక మునియ్య తదితరులు మాట్లాడుతూ దీనిపై సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణంపై విచారణ చేపట్టాలని, ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, లేకుంటే అందరితో కలిసి పోరాటం చేస్తామన్నారు.



సెంట్రింగ్ పనులతో పూర్తిగా మూతబడిన రోడ్డు

IN THE COURT OF THE PRL. SR. CIVIL JUDGE :: KAKINADA
E.P. 63/2023 IN O.S. 306/2014
[In the Court of the Prl. Sr. Civil Judge:: Anakapalli]
Between:
Sirigidi Sambasiva Rao ...D.Hr./Plaintiff
AND
Telugu Ramachandra Murthy, S/o. Gurumurthy, Hindu, aged 73 yrs, D.No. 16-26-12/1, Venkateswara Nagar, Behind ESI Hospital, Near New Port, Railway Station, Kakinada. ...J.Dr./Defendant

Please take notice that the decree-holder, has applied for execution of the decree in suit, and the matter was posted for your appearance on 05-08-2025 at 10.00 AM if you fail to appear before the Hon'ble, court the matter will be decide Ex-party.
(by Order of the Court)
A.V.Ch.S.S.Murthy
Sri Pilli Srinivas,
Sri N.Sanjeev Kumar,
Advocates, Elwinpet, 9-5-3, Kakinada
Cell: 9848338335

In the Court of the 1st Addl. Civil Judge (Senior Division), Kakinada
I.A. 214/2024 & I.A. 215/2024 in A.S. 68/2018
Between:
Pilli Suryarao ...Appellant/ Petitioner
AND
Penkey Venkata Ramana, S/o. late Masenu, 60 yrs, Business, 2-34, Madhavapatnam, Samalkot (M) ...Respondent

Please take notice that the petitioner filed petition to reopen and to appoint an advocate commissioner to measure the properties of the both parties as per the both parties documents with the assistance of the Mandal surveyor and to file his report in to the court, and the matter was posted for your appearance on 07-8-2025 at 10.00 AM if you fail to appear before the Hon'ble Court the matter will be decide ex-party.
(By Order of the Court)
A.V.CH.S.S.MURTHY
Smt. A.SATYAVATHI
A.SIDHVI RAMANA KASHYAP
Advocates
D.No. 67-3-13/A, Ashok Nagar
Kakinada, Cell: 9848338335

CHANGE OF NAME

I, DAGGUMELLI VINAYAKA VARA PRASAD, S/o Daggumelli Arjuna Rao, D.No.4-104, Chagallu Village & Mandal, E.G. Dt., A.P. Have changed my name from **DAGGUMILLI VINAYAKA VARA PRASAD (Old Name)** to **DAGGUMELLI VINAYAKA VARA PRASAD (New Name)** for all purposes.

సమన్లు
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 86/2016
Between :
దంగేటి నాగమణి (Died) వగైరా ...వాదులు
మరియు
దంగేటి సుబ్రహ్మణ్యం వగైరాలు...ప్రతివాదులు
ప్రతివాదులు:
4. దంగేటి వాణి, W/o. లేటు కుక్కుటేశ్వర రావు, D/o. లేటు గవరసాని రామస్వామి, గృహిణి, మర్లావ, పెద్దాపురం మండలం.
5. దంగేటి తేజ, S/o. లేటు కుక్కుటేశ్వర రావు, C/o.లేటు గవరసాని రామస్వామి, మర్లావ, పెద్దాపురం మండలం.

కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తమై నోటిసులు వంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, ఇందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు వ్యాజ్యము వాయిదా **ది.01-08-2025న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.
కొత్త మాణిక్యాలరావు, న్యాయవాది
అన్నపూర్ణ థియేటర్ వెనుక, కుంతి మాధవనగర్, పిఠాపురం
పిఠాపురం. ది.29-07-2025
సెల్: 94403 41790

మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 24/2016 in O.S. 88/2009
Between:
గోళ్ళ నూకరాజు ...DHr
AND
రేలంగి కనకరత్నం ...JDr

DHr అయిన గోళ్ళ నూకరాజు గారు JDr అయిన రేలంగి కనకరత్నం, W/o. సూర్యనారాయణ, ధర్మవరము గ్రామము, ప్రత్తిపాడు మండలము అను వారిపై గౌరవనీయ ప్రత్తిపాడు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో E.P. 24/2016 in O.S. 88/2009 అను కేసును దాఖలు చేసారు. ఆ కేసులో JDr అయిన రేలంగి కనకరత్నం కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున JDr హాజరుకై కోర్టు వారు ది. 31-7-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. **ది. 31-7-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** JDr స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల JDr పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయడమైనది.
ఆదారి సుగుణ, అడ్వకేటు
ప్రత్తిపాడు, సెల్: 9866045389

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 67/2024
Between:
తమలచర్ల స్వరాజ్యలక్ష్మి మరియు నలుగురు -వాదులు
AND
పెనుగుల నాగేశ్వరరావు మరియు ఇతరులు -ప్రతివాదులు
14వ ప్రతివాది: జంగం వసంతి, W/o. సుధాకర్, క్రిస్టియన్, వయస్సు 42 సం॥లు, గృహిణి, D/o. పెనుగుల డేవిడ్‌రాజు, డో.నెం. 45-27-43, కటారి బిల్డింగ్స్, అంబేద్కర్ నగర్, రాజమండ్రి.

పై నెంబరు దావాలో 14వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 13-8-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కవి హనుమంతరావు
రాజమండ్రి 28-7-2025
అడ్వకేట్, రాజమండ్రి సెల్:9849690996

వేలం ప్రకటన
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P. No.103/2023 in O.S.No.518/2018
Between:
Sunkara Prabhakara Rao ...DHr
and
1) Thippala Srilakshmi
2) Koyya Jyothi
3) Koyya Maheswari Naga Venkata Rama Devi
4) Koyya Yaswanth Sai Krishna Kumar
5) Koyya Govindamma ...JDrs

పై నెంబరు అమలు గ్రంధములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**29-08-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Tallarevu SRO, Gorripudi Village, Wet Land S.No.353, Ac.0.20 cents out of Ac. 0.30 cents situated within the following boundaries:
East: Punta Road, **West:** Remaining land of Vendors i.e.,Grandhi Seetha and others, **North:** Path Way, **South:** Land of Punyamanthula Satyam
The property situated within the above boundaries with all kinds of easementary rights etc.
DHr Value: Rs.5,00,000/-
Amin Value: Rs.6,00,000/-, JDr Value: Not given
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

CHANGE OF NAME

I, MUDUNURI SIVARAMARAJU, S/o. Pakir Raju, D.No.3-90, Pendyala Village, Nidadavole Mandal, E.G.Dist., A.P. do hereby inform to the public that my name **MUDUNOORI SIVARAMARAJU (Old Name)** has been changed to **MUDUNURI SIVARAMARAJU (New Name)** for all purposes.

CHANGE OF NAME

I, **SYED IBRAHIM,** S/o. Gous Mohiddin, D.No. 50-5-8, Nehru Nagar, Rajahmundry, E.G. Distrct, A.P., Pin: 533103, I have changed my name from **SYED IBRAHEEM** (Old Name) to **SYED IBRAHIM** (New Name). Hence forth Iam being called **SYED IBRAHIM,** S/o. Gous Mohiddin, for all purpose.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, రంగాపురం గ్రామ కాపురస్తుడు శ్రీ గజ్జెల చిన్నయ్య, S/o. గజ్జెల రాముడు నాకిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ ఆస్తికి సంబంధించిన **దస్తావేజు నెం. 3960/2021** కాకినాడ SRO కు చెందిన రిజిస్టర్డ్ పార్టిషన్ దస్తావేజు. ది. 15-07-2025వ తేదీన నా క్లయింట్ తన ఇంటి నుండి బిక్కవోలు సెంటర్‌కు జిరాక్సు కొరకు సదరు దస్తావేజు తీసుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యములో పడిపోయినది. కనుక యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు నా క్లయింట్ యొక్క దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.
SARAKULA SATYANARAYANA
Advocate/ Notary
Z.Medapadu, Mandapeta (M)
Dr. B.R.A. Konaseema Dist.,
Cell: 9849560597, 9492779211

మహారాజశ్రీ నిడదవోలు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 195/2024 in O.S. No. 149/2024
Between:
Petitioner/ Plaintiff:
పెనుగొండ జోగేశ్వరరావు, తండ్రి: పాండురంగారావు, హిందు, వయస్సు 56 సం॥లు, పురుషుడు, చిక్కాల గ్రామము మరియు మండలము, తూ॥గో॥జిల్లా, NDD JCJC.
Respondent/ Defendant:
కానుబోయిన సత్యనారాయణ, తండ్రి: పాపారావు, హిందు, వయస్సు 48 సం॥లు, పురుషుడు, డో.నెం. 1-16/1, చిక్కాల గ్రామము మరియు మండలము, తూ॥గో॥జిల్లా, NDD JCJC.

పై నెంబరు దావాలో Respondent/ Defendant కు దావా సమను నోటీసు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపించినను అమలు జరుగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము యీ నెంబరు దావాలో పేపరు ప్రకటన వేయడమైనది. యీ నెంబరు దావాలో Respondent/ Defendant అయిన శ్రీ కానుబోయిన సత్యనారాయణ, తండ్రి: పాపారావు **ది. 04-9-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారు పిలిచే టైముకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల Exparte చేసి పరోక్షమున తీర్మానించడమగును.
వాయిదా: 04-09-2025
D.RAVI SHANKAR
Advocate, Nidadavolu, E.G.Dt

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
In the Court of the Senior Civil Judge, Ramachandrapuram
E.A. No. 346/2024 in E.P. No. 43/2020 in S.C. No. 23/2005
Between:
Kandrakota Pushpa ...DHr
AND
1) Kandrakota Mariamma (died)
2. Kandavilli China Chittemma
3) Rayi Suvarthamma
4) Kandavilli Bujibabu ...JDrs
...Respondents/ Proposed Parties/ J.Drs

3rd Respondent/ 3rd J.Dr:
Rayi Suvarthamma, W/o. Kondaiah, age 53 years, Occ: House wife, Madiga Peta, R/o. Rayavaram, Rayavaram Mandal, Anaparthi DMC.
4th Respondent/ Porposed Party/ 4th JDr:
Kandavilli Bujibabu, S/o. Subbarao, age 47 years, Occ: Watch man, Plot No. 18, 19, Sai Vardhani Apartment, Nizampeta, Hyderabad, Nizampeta DMC.

పై నెంబరు గ్రంథంలో పై Kandavilli China Chittemma చనిపోగా ఆమె యొక్క ముఖ్య వారసులుగా చేరిపిందామని పై DHr/ పిటీషనరు
పై నెంబరు గ్రంథంలో పై DHr పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై E.A. 346/2024 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు దివి. 01-08-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 01-08-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.
V.GOPALA RAO
Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta
రామచంద్రపురం ది.28-7-2025
Ramachandrapuram

ప్రకటన

మా క్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ కాపురస్తులు అయిన **బత్తిన సత్తి బాబు గారి భార్య శ్రీమతి బత్తిన విజయ లక్ష్మి గారు** మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.
మా క్లయింటు అయిన శ్రీమతి బత్తిన విజయ లక్ష్మి గారు వారి ఆస్తి అనగా పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, కాకినాడ సిటీ, వార్డు నెం.19రు, బ్లాకునెం.31రు, ఎమ్.సి.నెం.19/9171రు, కాకినాడ రాజాజీవీధికి ఉత్తర శ్రేణినియున్న టి.ఎస్.నెం.487రు తాలూకు చ.గ.676లులో తూర్పు వైపు చ.గ.444లులో ఉత్తరం వైపు అసెస్మెంటు నెం.1060056471రు, డోర్.నెం.31-7-26/2రుకు సంబంధించిన చ.గ.148లు లేక 123.74 చ.మీ.లు ఖాళీనివేశన స్థలముకు సంబంధించిన మా క్లయింటు తాలూకు లింకు క్రియదస్తావేజు ది.24-02-2003 డాక్యుమెంట్ నెం.1606/2003 వారు ది.18-07-2025 న యిల్లు మారుతున్న సమయంలో పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు.
కావున పైన ఉదహరించిన విషయమును గమనించి మా క్లయింటు తాలూకు ఒరిజినల్ లింకు క్రియదస్తావేజు ది.24-02-2003, డాక్యుమెంట్ నెం.1606/2003 వారు ది.18-07-2025 ఎవరికైననూ దొరికిన యెడల ఈరోజు నుండి 7 పని దినములలోగా పైన ఉదహరించిన మా క్లయింటు అడ్రస్ కు లేక మాకు కానీ తెచ్చి ఇచ్చినచో తగు రీతిని బహుమతిని పొందగలరు.
వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణిశ్రీ, M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29/a, సాంబమూర్తి వీధి, రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
I.A. No.1148/2024 in A.S.S.R. No.5390/2024
Between:
Uppuluri Venkata Pardhasaradhi ...Petitioner/Appellant
and
1) Chenna Venkata Koteswara Rao
2) Bavisetti Ganga Bhavani Surya Kumari ...Respondents/Respondents
To: R2: Bavisetti Ganga Bhavani Surya Kumari, W/o. Nageswara Rao, HIndu, Plot No.3, D.No.7-2-14/A8, Dora Apartments, Annapurna Vihar, Nageswara Rao Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది.**06-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), KAKINADA
O.S.No.730/2020 and I.A. No.89/2020
Between:
Ketha Ramakrishna, S/o. Sesharao ...Plaintiff
and
1) Ketha Ramakrishna (died)
2) Ketha Veera Venkata Lakshmi, W/o. (late) Ramakrishna, 58 yrs., Housewife, D.No.1-298, Jamunanagar, Madhavapatnam, Kakinada.
3) Ketha Veerababu, S/o. (late) Ramakrishna, 38 yrs., Coolie, D.No.1-298, Jamunanagar, Madhavapatnam, Kakinada.
4) Ketha Srinivas, S/o. (late) Ramakrishna, 36 yrs., Coolie, D.No.1-298, Jamunanagar, Madhavapatnam, Kakinada.
5) Anasuri Bujjamma, W/o. Srinu Babu, 34 yrs., Housewife, Eswar Nagar, Near APSP, Kakinada, Cell: 8919481317.
6) Ketha Lovaraju, S/o. (late) Ramakrishna, 32 yrs., Coolie, D.No.1-298, Jamunanagar, Madhavapatnam, Kakinada ...Defendants

Please take notice that the Plaintiff filed suit against the Defendants, and the matter was posted for your appearance in **I.A. No.89/2020** and main suit **18-08-2025** at **10.00 am**, if you fail to appear before the Hon'ble Court, the matter will be decide Ex-party.
(By order of the Court)
A.V.CH.S.S.MURTHY
Smt. A.V.Satyavathi,
A.Sidhvi Rama Kashyap
Advocate, #67-3-13/A, Ashok Nagar
Kakinada, Cell: 9848338335

In the Court of the IV Addl. District Judge at Kakinada
I.A. No. 107/2025
I.A. No. 108/2025
I.A. No. 109/2025 in A.S. No. 24/2019
Between:
Avasarala Bhaskara Seetha Ramam and Others ...Petitioners/ Appellants
AND
Devaraju Satyavani and Others ...Respondents/ Respondents
To:
R-3: Devaraju Srikanth, S/o. (late) Atchutha Rao, Employee, Door No. 23-5-49, Avasarala vari Street, Kakinada.
R-4: Devaraju Sravani, D/o. (late) Atchutha Rao, House wife, Door No. 23-5-49, Avasaralavari Street, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన Devaraju Atchutha Rao గారు చనిపోయినందున వారి వారసులు అయిన మిమ్ములను 3వ మరియు 4వ రెస్పాండెంటుగా మిమ్ములను చేర్చుట కొరకు I.A. No. 107/2025, I.A. No. 108/2025 మరియు I.A. No. 109/2025 పిటిషన్స్‌లలో మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 11-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం. 6-1-9
జవహర్ వీధి, కాకినాడ
సెల్: 9440323951